https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 285 | కర్నూలు | బుధవారం, 28 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## ప్రస్తుతం జరగబోయేవి..

# క్లాస్ వార్ ఎన్నికలు

- క్లాస్ వార్‌లో జగన్ గెలిస్తేనే పేదలకు న్యాయం
- రాజకీయాల్లో విశ్వసనీయత ముఖ్యం
- చంద్రబాబు ఇచ్చినవి చెత్త హామీలు
- దేశంలో విశ్వసనీయత ఉన్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ
- మనం చెప్పేది చేస్తాం.. చేసేదే చెప్తాం
- పేదల సంక్షేమం కోసం పని చేశాం
- విప్లవాత్మక మార్పులెన్నో తీసుకొచ్చాం
- లంచాల్లేని, వివక్ష లేని పాలన అందించాం
- పేదల ఖాతాల్లో రూ.2 లక్షల 55వేల కోట్లు జమ చేశాం
- జరిగిన మంచిని ఇంటింటికి వెళ్లి వివరంగా చెప్పండి
- ప్రతీ ఒక్కరూ రెట్టించిన ఉత్సాహంతో ఓటర్లలోకి వెళ్లండి
- మేం సిద్ధం-మా బూత్ సిద్ధంలో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు

త్వరలో జరగబోయే ఈ క్లాస్ వార్‌లో జగన్ గెలిస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని సిఎం జగన్ అన్నారు. ఇది పేదలకు-పెత్తందారీలకు మధ్య యుద్ధంగా ఆయన అబివర్ణించారు. గతంలో 151 సీట్లు నెగ్గినప్పుడు.. ఎంతో మంచి చేసిన మనం ఇప్పుడు 175 ఎందుకు గెలవలేం అన్నారు. వైఎస్సార్‌సీపీ గెలవకుంటే సంక్షేమం ఆగిపోతుందని చెప్పండని అన్నారు. అబద్దాలు చెప్పడంలో నేర్పరి అయిన చంద్రబాబు.. గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన చెత్త హామీలు తనకు ఇంకా గుర్తున్నాయని.. కానీ, అలా ఆచరణ సాధ్యంకాని హామీలతో ప్రజల్ని మభ్యపెట్టడం వైఎస్సార్‌సీపీ అభిమతం ఎంతమాత్రం కాదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళగిరిలో జరిగిన వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం 'మేం సిద్ధం- మా బూత్ సిద్ధం' సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. - శ్రీచక్ర, మంగళగిరి

9





## ఇసుక,మద్యం మాఫియాలో మునిగిన జగన్ ప్రభుత్వం



### కేంద్రం నిధులు ఇచ్చినా పూర్తికాని పోలవరం
### కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపణలు

**విశాఖపట్టణం,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

ఇసుక మాఫియా, మద్యం మాఫియాలో రాష్ట్ర ప్రభుత్వం మునిగిపోయిందని వైసీపీ ప్రభుత్వంపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపణలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్ట్ కోసం కేంద్రం వేల కోట్లు నిధులు ఇవ్వడానికి ముందుకొస్తే.. చేతకాని ప్రభుత్వాలు దాన్ని పూర్తి చేయలేకపోయాయని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పుడే పోలవరం పూర్తవుతుం దని జోస్యం చెప్పారు. తన ఏపీ పర్యటనలో భాగంగా విశాఖలో జరిగిన పార్టీ కార్యకర్తల సభలో వైసీపీ ప్రభుత్వంపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఒక విజన్ గానీ, వ్యవస్థ గానీ, సంకల్పం గానీ లేదని తూర్పారపట్టారు. కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర నిధులు ఏమవుతున్నాయో తెలియడం లేదని మండిపడ్డారు. మన తెలుగుబిడ్డ అయిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఇవ్వలేదని, అయితే ఆయన ఆర్థిక సంస్కరణలను దృష్టిలో ఉంచుకుని మోదీ ప్రభుత్వం ఆ పురస్కారంతో సత్కరించిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. విశాఖ-చెన్నై మధ్య ఆర్థిక మండలికి బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయని.. దాంతో 10 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. రాయలసీమ వెనుకబాటుతనం వల్ల మౌలిక సదుపాయాలు లేవన్నారు. అమరావతి-బెంగళూరు హైవే ఏర్పాటైతే.. ఎన్నో మౌలిక సదుపాయాలు వస్తాయన్నారు. మత్స్యకార రంగానికి ప్రోత్సాహం ఇవ్వడం వల్ల 39 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 51 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగిందని వివరించారు. కొన్ని పార్టీలు - (మిగతా3లో..)

# తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు
- నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు
- సెంటర్ల వద్ద 144 సెక్షన్

**హైదరాబాద్,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

నేటి నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిముషం నిబందన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటరోబోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచినసంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటుచేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించనున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు,



సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్టు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు-1,521 మంది; ఫ్లయింగ్ స్కాడ్-75 మంది; సిట్టింగ్ స్కాడ్ - 200 మంది విధులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్య మైనా అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షల నేపథ్యంలో ఆమె సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని.. గతానికి భిన్నంగా పరీక్షలు నిర్వహించాలని తాము సంకల్పించినట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, డ్యూయల్‌డెస్క్ బెంచీలు వంటి వసతులు కల్పించామని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. సెల్‌ఫోన్లపై కఠిన ఆంక్షలు విధించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ -25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్సెస్సీ లేదా మొదటి ఏడాది హాల్‌టికెట్ నంబరుతో థియరీ పరీక్షల హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రెండో ఏడాది వారు మొదటి సంవత్సరం లేదా రెండో ఏడాది హాల్‌టికెట్ నంబరుతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్లలో ఫొటోలు, సంతకాలు, ఇతర సవరణలు అవసరమైతే కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లి, సరిచేయించుకునే వెసులుబాటు ఉంటుంది.

## ఎపిలో భారీగా మున్సిపల్
# కమిషనర్ల బదిలీ

- ఎన్నికల వేళ బదిలీలకు శ్రీకారం




**అమరావతి,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలు మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకొల్లు మున్సిపల్ కమిషనర్‌గా బి.విజయసారథి, రేపల్లెకు బీఆర్ఎస్ శేషాద్రి, నిడదవోలుకు టి.రాంభూపాల్ రెడ్డి, ఆదోనికి కే.రామచంద్రారెడ్డి, ప్రొద్దుటూరుకు జి.రఘునాథ రెడ్డి, బాపట్లకు బి.శ్రీకాంత్, అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా ఎం.సత్యనారాయణ, కనిగిరికి టీవీ.రంగారావు, ఆమదాలవలసకు జి.రవి, చీరాలకు పి.సింహాచలం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. పార్వతీపురానికి కోన శ్రీనివాస్, శ్రీకాళహస్తికి ఆర్.రాంబాబు, జంగారెడ్డిగూడెంకు ఎం.రమేష్ బాబు, వెంకటగిరికి ఎస్.అబ్దుల్ రషీద్, పెడనకు బి.వెంకట రామయ్య, తాడిపత్రికి ఎం. రామ్మోహన్, నరసరావుపేటకు సి.రవిచంద్రారెడ్డి, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ అసిస్టెంట్ కమిషనర్ వి.రవీంద్ర బదిలీ అయ్యారు. మార్కాపురానికి ఇ.కిరణ్, రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ గా పి కిషోర్, నందికొట్కూరుకు టి.సుధాకర్ రెడ్డిలను బదలీ చేస్తూ స్పెల్ ఛీప్ సెక్రటరీ వై శ్రీలక్షి ఉత్తర్వులు జారీ చేశారు.

# కర్నాటకలో కాంగ్రెస్‌కు మూడు రాజ్యసభ సీట్లు

## ఒక్కసీటును దక్కించుకున్న బిజెపి

**బెంగళూరు,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

కర్ణాటక నుంచి రాజ్యసభకు మంగళవారం జరిగిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ సత్తా చాటుకుంది. 3 రాజ్యసభ స్థానాలను ఆ పార్టీ గెలుచుకుంది. బీజేపీ ఒక స్థానం దక్కించుకుంది. కాంగ్రెస్ అభ్యర్థులు అజయ్ మాకెన్, జీసీ చంద్రశేఖర్ సైయద్ నసీస్ హుస్సేన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. అజయ్ మాకెన్‌కు 47 ఓట్లు రాగా, జీసీ చంద్రశేఖర్, సైయద్ హుస్సేన్‌లు చెరో 46 ఓట్లు దక్కించుకున్నారు. బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న నారాయణ భడంగే కూడా గెలుపొందారు. రాష్ట్రం నుంచి రాజ్యసభకు మొత్తం నాలుగు స్థానాల్లో ఎన్నికలు జరుగగా, జేడీ(ఎస్) అభ్యర్థిగా డి.కుపేంద్ర రెడ్డితో సహా ఐదుగురు పోటీ చేశారు. ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే ఎస్‌టీ సోమశేఖర్ కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ మాకెన్‌కు ఓటు వేశారు. మరో ఎమ్మెల్యే శివరామ్ హెబ్బార్ ఓటింగ్‌లో పాల్గొనలేదు.

## ఆంధ్ర రాష్ట్రా అభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం

● గౌరు చరితారెడ్డి

**పాణ్యం నియోజకవర్గం, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**



కల్లూరు 19 వార్డ్ చంద్రశేఖర్ నగర్ నందు కాలనీలలో "బాబు ష్యూరిటి-భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం లో భాగంగా కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటూ వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అడిగి తెలుసుముంటున్న పాణ్యం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, పాణ్యం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌరు చరితారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,19 వ వార్డ్ ఇంచార్జి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి,అర్బన్ నాయకులు బస్నూరు అశోక్ కుమార్ రెడ్డి,పల్లె రఘునాథ్ రెడ్డి, వంగాల జనార్ధన్ రెడ్డి, కిట్టు యాదవ్,వీరేంద్ర కుమార్,సబ్బు, జగదీశ్ రెడ్డి,ప్రణీత్ రెడ్డి, కరిష్,జగదీష్, కాలని వాసులు మాంద్ర నరేంద్ర రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,సీమ ప్రసాద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహిళలు సరస్వతి రేణుక మరియు టీడీపీ, జనసేన పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమం

**కర్నూలు నియోజకవర్గం, 27 ఫిబ్రవరి (శ్రీచక్ర) :**

ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమం 21వ రోజు ధర్మపేట, చల్లా కాంపౌండ్ పరిసరాలలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం కర్నూలు నగర అధ్యక్షులు సాదిక్ అలీ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కర్నూలు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గాడి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ధర్మపేట, చల్లా కాంపౌండ్ పరిసరాలలో ప్రజల వద్దకు వెళ్లి ఇంటింటిని దర్శించి ప్రజలతో వారి కష్ట సుఖాలు తెలుసుకోవడం జరిగింది. ప్రజలు ఇప్పుడున్న అధి కార ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారు. కర్నూలు బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి జి అరుణ్ కుమార్‌ని గెలిపించాలని ప్రజ లను కోరారు. ప్రజలకు బహుజన్ సమాజ్ పార్టీ అధికారం లోకి వస్తే ప్రతి ఒక్క పేద వాళ్లకి ఇల్లు నిర్మిస్తామని హామీలు ఇవ్వడం జరిగింది. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. ఈ అన్ని విషయాలు ప్రజలను అడిగి తెలుసుకున్న బీఎస్పీ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు మధుకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికాంత్, ట్రెజరర్ సాల్మన్, రామ్ బాబు, నాయక్, కేశాన్న, స్థానిక మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# రాఘవేంద్రరావు కార్యదక్షతకు ప్రతిఫలం నాఫ్కబ్ పదవి






- ● చలసాని ఎన్నిక దక్షిణాదికే గర్వకారణం
- ● సన్మానసభలో సీనియర్ సహకారవేత్త 'మానం' కితాబు

**విజయవాడ, ఫిబ్రవరి 27(శ్రీచక్ర) :**

పాలకపక్షం, ఉద్యోగులు, సభ్యులు కలసికట్టుగా వుంటే సహకార సంస్థల అభివృద్ధికి ఢోకా వుండదని మాజీ శాసనసభ్యులు, సీనియర్ సహకారవేత్త మానం ఆంజనేయులు అన్నారు. ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు సమర్ధ నేతృత్వం, నిబద్ధతను చూసి తాను గర్విస్తున్నానని చెప్పారు. విశాఖ బ్యాంకుని గుజరాత్, మహారాష్ట్రలోని బ్యాంకులు మినహా దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేర్చడంలో రాఘవేంద్రరావు నాయకత్వ పటిమ తోడ్పడిందని ప్రశంసించారు. బ్యాంకు వ్యవస్థ మొత్తాన్ని ఒక జట్టుగా ముందుకు నడపడంలో ఆయన సఫలీకృతులయ్యారడానికి ఇదే నిదర్శనమని 30ఏళ్లపాటు బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించిన ఆంజనేయులు కితాబిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ (నాఫ్కబ్)కు ఫిబ్రవరి 12న జరిగిన ఎన్నికల్లో చలసాని రాఘవేంద్రరావు అఖండ విజయం సాధించడాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో మంగళవారం ఉదయం ఘనంగా సన్మానించారు. హెల్త్ వర్సిటీ సమీపంలోని ఎంఎన్ఆర్ లైబ్రరీ హాల్లో వైభవంగా జరిగిన సభకు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, ఫెడరేషన్ అధ్యక్షులు చిట్టూరి రవీంద్ర అధ్యక్షత వహించారు. ప్రత్యేక అతిథిగా మానం ఆంజనేయులు ప్రసంగిస్తూ నాఫ్కబ్ డైరెక్టర్ గా రాఘవేంద్రరావు ఎన్నిక ఆషామాషీ విషయం కాదన్నారు. తాను మూడు దశాబ్దాలకు పైగా డైరెక్టర్ గా వున్నా ఫెడరేషన్ తరపున పరోక్ష పద్ధతిలో కొనసాగానని, రాఘవేంద్రరావు విశాఖ బ్యాంక్ ప్రతినిధిగా ప్రత్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించడం దక్షిణాదికే గర్వకారణమన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 50 ఓట్లు మాత్రమే వుండగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రతినిధుల విశ్వాసం కూడా చూరగొని అత్యధికంగా 211 ఓట్లు పొందడం రాఘవేంద్రరావు కార్యదక్షతకు నిదర్శనమన్నారు. సహకార సంఘాలు ప్రజల కోసం పుట్టిన సంస్థలనీ, పరస్పర సహకారంతోనే అవి ముందుకు సాగగలవని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులపై ఆధారపడే పరిస్థితి తెచ్చుకోకపోవడం శ్రేయస్కరమని సలహా ఇచ్చారు. బాండ్ల విక్రయం మిషతో ప్రభుత్వాలే నిధుల కోసం సహకార బ్యాంకులపై ఆధారపడుతున్న విషయాన్ని మనం గమనించాలని సూచించారు. ఇటీవలి కాలంలో ఆర్బీఐ విధిస్తున్న నిబంధనలు దుర్మార్గంగా వున్నాయని ఆయన ఆక్షేపించారు. ఆర్బీఐ అధికారులు చెప్పింది చెప్పినట్టుగా మనం ఆచరించామంటే సంస్థలు దెబ్బతింటాయని వ్యాఖ్యానించారు. సహకార వ్యవస్థలో సభ్యుల ప్రయోజనాలే ప్రధానమని, ఈ దృష్ట్యా ఆర్బీఐ నిర్ణయాలు వ్యతిరేకంగా వున్నపుడు అవసరమైతే కోర్టుల్లో కేసులు



కూడా దాఖలు చేయాలని ఆయన సూచించారు. సభ్యులకు డివిడెండ్ ఇచ్చే విషయంలోనూ ఆర్బీఐ జోక్యం చేసుకొని జొరబడిందనీ, ఈ విషయంలో సహకార సంస్థలదే అంతిమ నిర్ణయమని ఆంజనేయులు స్పష్టం చేశారు. నాఫ్కబ్ సభ్యుడిగా సహకార అర్బన్ బ్యాంకుల అనేక సమస్యలపై ఇప్పటికే గొంతెత్తుతున్న రాఘవేంద్రరావు ఇపుడు డైరెక్టర్ గా రెట్టించిన బాధ్యతతో పనిచేస్తారనడంలో తనకెలాంటి సందేహం లేదంటూ మానం ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. సభాధ్యక్షులు చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలో విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు ని ఉన్నత స్థానంలో నిలిపిన ఖ్యాతి మానం ఆంజనేయులు, చలసాని రాఘవేంద్రరావుకు దక్కుతుందన్నారు. నాఫ్కబ్ డైరెక్టర్ గా రాఘవేంద్రరావు విజయం ఆయన పట్ల విశ్వాసానికి గుర్తింపు అని, రాష్ట్రం నుంచి వెళ్ళిన ప్రతినిధుల 32 ఓట్లూ గుంపుగుత్తగా సాధించటం ఆయన ఆదర్శ విధానాలకు గొప్ప గుర్తింపు అని చెప్పారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ జిలానీ స్వాగతోపన్యాసమిస్తూ.. విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు ను అప్రతిహతంగా విజయవంతంగా నడుపుతున్న రాఘవేంద్ర రావు నాఫ్కబ్ డైరెక్టర్ కావడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. అవసరమైనపుడల్లా సలహాలిస్తూ రాష్ట్రంలోని 46 అర్బన్ బ్యాంకులకూ ఆయన పరోక్షంగా చైర్మన్, డైరెక్టర్ పాత్రను పోషిస్తున్నారని అభినందించారు. అయినా అర్బన్ బ్యాంకుల ముందు అనేక సమస్యలున్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఆర్బీఐ ద్వారా సిబ్బందికి శిక్షణ ఇప్పించేందుకు ప్రయత్నించాలన్నారు.

**సేవాదృక్పథం, నిబద్ధతే విజయరహస్యాలు: చలసాని**

సేవా దృక్పథం, సమాజం పట్ల నిబద్ధతతో సహకార సంఘాలు నడిపితే అవి ఎప్పటికీ విఫలం కావని మనకున్న అనుభవాలు చెబుతున్నాయని సన్మాన గ్రహీత, విశాఖపట్నం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్, నాఫ్కబ్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు ఉద్ఘాటించారు. ఈ అనుభవాల దిశగా అర్బన్ బ్యాంకులు, క్రెడిట్ సొసైటీలను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిద్దామన్నారు. 83లో ఆంజనేయులు గారు బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి సహకార వ్యవస్థతో తనకు అనుబంధం ఏర్పడిందన్నారు. 1993లో ఉద్యోగ సంఘం నాయకుడిగా వుంటూనే బ్యాంకు డైరెక్టర్ గా ఎన్నికయ్యానన్నారు. మొదట ఉద్యోగిగానే కాక కార్మిక సంఘాల నిర్వహణలో బాధ్యతలు నిర్వహించానని, సంఘానికి అధ్యక్షునిగా వీరోచితమైన అనేక పోరాటాల్లో పాల్గొన్నానన్నా రు. పెద్దలు ఆంజనేయులు తొమ్మిది రోజులు నిరాహార దీక్ష చేస్తే అరెస్టు చేశారనీ, ఆ పోరాటాన్ని కొనసాగించే బాధ్యతను నిర్వర్తించానని చెప్పారు. అనేక కార్మిక పోరాటాలలో భాగస్వామిగా వుండటం ఒక పాత్ర అయితే సహకార రంగంలో యాజమాన్యంలో వుండటం మరో పాత్ర అని తెలిపారు. ఈ రెండూ విరుద్ధమైనవిగా కనబడుతున్నప్పటికీ కొన్ని సామీప్యతలు కూడా ఈ బాధ్యతల్లో ఉన్నాయన్నారు. నిజానికి పదవులు అనేది మనం చూసే కోణాన్ని బట్టి ఉంటుందనీ, ఎవరైనా పదవి అని భావిస్తే అది న్యాయమైంది కాదేమోననిపిస్తుందన్నారు. పదవి అనేది ఒక బాధ్యతతో కూడుకున్నదనీ, ఆ బాధ్యత నిర్వర్తించడంలోనే దానికి గౌరవం వస్తుందని రాఘవేంద్రరావు స్పష్టం చేశారు. వ్యక్తికి గౌరవం వస్తుందితప్ప పదవి ఉన్నంత మాత్రంచేత ఒక వ్యక్తి గౌరవం పెరుగుతుందని తాను అనుకోవడం లేదన్నారు. నాఫ్కబ్ డైరెక్టర్ గా ఎన్నిక కావడం ఒక గౌరవప్రదమైనదే అయినా ఇది ఒక బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఇక్కడ చాలామంది వక్తలు మనందరి సమస్యల పరిష్కారానికి ప్రతినిధిగా ఏదో చేయాలనే ఆశను, ఆకాంక్షను వ్యక్తం చేశారనీ, ఇది తానొక్కడి చేతిలో వుంటుందని అనుకోవడం లేదన్నారు. మీ అందరి సహకారంతోనే అక్కడ నా గళం వినిపించగలనని చెప్పారు. కోఆపరేటివ్ స్థాయిలో, బ్యాంకుల స్థాయిలో తప్పుచేసి దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం సహకరించాలంటే అది సాధ్యమవుతుందని తాను అనుకోవడం లేదన్నారు. మనకేం కావాలో స్పష్టత వుండాలని, అలా మన వ్యవస్థ పటిష్టతకు కృషిచేద్దామని చెప్పారు. సొసైటీలు, బ్యాంకులను సమర్థవంతంగా నడుపుకోవాలని, ఏమైనా ఇబ్బందులొస్తే సలహాలు, సూచనలు ఫెడరేషన్ ద్వారా పొందుదామని చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటకలో మెరుగైన పద్ధతులున్నాయని, ఆ తరహాలో చట్టాల్లో కూడా మార్పులు తెచ్చుకోగలిగితే రుణ వసూళ్లలో ఇబ్బందులు అధిగమించవచ్చని చెప్పారు. ఇక్కడ అభినందన సభ ఏర్పాటు చేసి ఇంతమంది అనేక ప్రాంతాల నుంచి వచ్చి అభినందనలు తెలిపిన మిత్రులందరికీ సదా కృతజ్ఞతలని చెప్పారు. వ్యవస్థ పటిష్టతకు తనవంతు పాత్రను నాఫ్కబ్ డైరెక్టర్ గా శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని రాఘవేంద్రరావు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన నాఫ్కబ్ సభ్యులు ఈ సందర్భంగా రాఘవేంద్రరావును శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాణి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎం వెంకటరత్నం, ఇన్నిస్ పేట కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కేఏ రామారావు, జాంపేట కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బి జయకుమార్, గాంధీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వి వెంకటరావు, కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కె రాంబాబు, పొద్దుటూరు కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వై కుమార్ రెడ్డి, గుంటూరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బి శ్రీనివాస రావు, సీఈఓ సదానంద్, గుంటూరు మహిళా కోఆపరేటివ్ బ్యాంక్ చైర్ పర్సన్ కె వాణి సుజాత, స్వశక్తి మర్కంటైల్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జివి రామారావు, పీపుల్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ ఎ ఎల్లారావు, కాకతీయ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ డిఎల్ కాంతారావు, సీఈఓ ఝాన్సీలక్ష్మి, ఫెడరేషన్ డైరెక్టర్ ఎస్ రవీంద్ర కుమార్, ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ అధికారి జగన్నాథ్ రెడ్డి, కాకినాడ కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ సత్యనారాయణ, కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎన్ రంగబాబు, సహకారభూమి జర్నల్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసరి కేశవులు, సెక్రటరీ వీరమాచనేని రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల్లో పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయండి





● జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు

కర్నూలు, ఫిబ్రవరి, 27(శ్రీ చక్ర):

రహదారుల్లో పెండింగ్ ఉన్న త్వరితగతిన పూర్తి చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ రహదారుల్లో పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. ఎన్హెచ్ 40 రహదారిలోని అండర్ పాస్, జగనన్న హౌసింగ్ కాలనీకి సర్వీస్ రోడ్ గురించి ఎన్హెచ్ 40 అధికారులను అడుగగా ఎన్హెచ్, రవాణా అధికారులతో కలిసి జాయింట్ సర్వే చేసి అండర్ పాస్ కల్పించడం కుదరదని అందుకు ప్రత్యామ్నాయ మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర ట్రాఫిక్ నియంత్రణ కోసం అండర్ పాస్ నిర్మాణం గురించి అడుగగా సంబంధిత అధికారి స్పందిస్తూ అదనపు వార్షిక ప్లాన్ లో అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. బళ్లారి చౌరస్తా నుండి రాజ్ విహార్ వరకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండే అంశంపై మున్సిపల్ అధికారులను అడుగగా మాస్టర్ ప్లాన్ తయారు చేసామని అప్రూవల్ కొరకు ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు. నగరంలో పలుచోట్ల బస్సు షెల్టర్లను ఏర్పాటు చేస్తున్నారని వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు. అదే విధంగా హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని కమిటీ దృష్టికి తీసుకొని వస్తే పరిశీలించి బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా రెవెన్యూ అధికారి వెల్లడించారు. రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ గతంలో హిట్ అండ్ రన్ కేసులకు విచారణ నిర్వహించే కమిటీలో జిల్లా కలెక్టర్ ఛైర్మన్ గా, డిఎస్పి మెంబర్ గా, తహశీల్దార్లు ఉండే వారని, కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన జిఓఎంఎస్.93 ప్రకారం కమిటీలో జిల్లా కలెక్టర్ ఛైర్మన్ గా, జిల్లా ఎస్పీ మెంబర్, సబ్ డివిజనల్ ఆఫీసర్లు మెంబర్లు గా ఉంటారని వారితో పాటు భీమా సంస్థకు చెందిన వారు మెంబర్ సెక్రెటరీ గా ఉండడం వల్ల బాధితులకు త్వరితగతిన నష్టపరిహారం అందజేసే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం 2023 డిసెంబరు నెలలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీధర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, ఆర్టిఓ రమేష్, డిప్యూటీ డెమో భాస్కర్, ఆర్టీసి అధికారులు, మున్సిపల్ సిబ్బంది, నేషనల్ హైవే కర్నూలు, అనంతపురం జిల్లాలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్, అధికారులకు అవగాహన

● మునిస్పల్ కమిషనర్ భార్గవ్ తేజ





కర్నూలు, ఫిబ్రవరి 27(శ్రీచక్ర):

స్థానిక ఎస్బిఐ కాలనీలోని మునిసిపల్ కార్పొరేషన్ నూతన కౌన్సిల్ హాల్ లో మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ అధికారుల, వీడియో అధికారుల టీంలకు, విధి విధానాలపై మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఎం సి సి మూడు టీంలు, ఫ్ ఎస్ టీ మూడు టీంలు, ఎస్ ఎస్ టీ మూడు టీంలు, వీ ఎస్ టీ మూడు టీంలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని, ఒక్కొక్క టీంలో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, పోలీస్ ఆఫీషియల్, క్లర్క్, వీడియో గ్రాఫర్, ఒక హెల్పర్ లు ఉంటారని, అధికారులు తమ విధి విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, 137 నియోజకవర్గ ఈ అర్ ఓ కర్నూల్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ భార్గవ్ తేజ తెలిపారు. పిదప, 137 నియోజకవర్గ ఈ అర్ ఓ కర్నూల్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ భార్గవ్ తేజ ఫారం 6 ఫారం 7 ఫారం 8ల ఆన్లైన్ క్లియరెన్స్ పురోగతిని స్వయంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వీరశేఖర్, 137 నియోజకవర్గ ఏ ఈ అర్ ఓ కర్నూల్ అర్బన్ తహసీల్దార్ మోహన్ కుమార్, అదనపు కమిషనర్ పి వి రామలింగేశ్వర్, ఎలక్షన్ డీటీ ధనుంజయ, 3వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి పదంలో నడవాలి అంటే చంద్రబాబు రావాలి

● నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర):

రాష్ట్రం అభివృద్ధి మీద నడవాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. మంగళవారం 74 వరోజు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 74 వరోజు తాళ్ళమాపురం పంచాయతీలోని మూలవారిపల్లె నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు నంద్యాల కొండారెడ్డి, తెదేపా జిల్లా పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మళ్ళీ ఖార్జున,జనసేన నాయకులు మంచి శివ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకట సుబ్బయ్య, శివ, శ్రీను వాసులు,రాజేష్,దస్తగిరి,పెద్ద దస్తగిరి,శిఖామణి,శివ ప్రసాద్ యాదవ్,చిన్న కొండారెడ్డి, రాజేష్, గంగులయ్య, గోపాల్, సహదేవుడు, రఘురామిరెడ్డి, జనసేన సభ్యులు వెంకటేష్, సహదేవ్, అశోక్, కళ్యాణ్ చుండూరు, మంచి ప్రశాంత్, ఉదయ్, వీరం ప్రభాకర్, నాగరాజు,దేవరా సునీల్, లతీఫ్, కార్తిక్, మొద్దు కిరణ్, చుండూరు సాయి, ధీరజ్, మార్తల గురివిరెడ్డి తలారిపుల్లయ్య రాజుపాలెం శ్రీనివాసులరెడ్డి చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి తలారి రమేష్ రాజుపాలెం సంజీవరెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య వెంకట్రామి రెడ్డి జిసిపుల్లయ్య ప్రతాపరెడ్డి గుండ్లూరు రమణ మార్తల శ్రీనివాసులరెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి ధనిరెడ్డి శేఖర్ రెడ్డి నక్కలదిన్నే సుబ్బారెడ్డి వెంకటయ్య కేశేపల్లి నాగరాజు కేశేపల్లి పరమేష్ గూడామల్లి ఈశ్వర్ రెడ్డి పొట్టిపాడు ప్రతాప్ వెంకటసుబ్బయ్య నంగనూరుపల్లె రామకృష్ణ వంశీ దస్తగిరి వాసుదేవపురం మధు వెంకటస్వామి రాచమళ్ళ శ్రీనివాసులు చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి భోగాల గంగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రిటైర్డ్ ఆర్మీ కాట్ రెడ్డి ఇందిరానగర్ నరసింహ దొడియం వెంకటసుబ్బారెడ్డి నక్కలదిన్నె దానియేలు మైనార్టీ నాయకులు మదార్ గఫార్ ఖాదిర్ అమీన్ ఇనాయతుల్లా శామీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరేది లేనిదీ శివచంద్రారెడ్డి స్పష్టం చేయాలి



● వైసిపి కౌన్సిలర్ వరికుటి ఓబులరెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :

కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి. టిడిపి పార్టీలో చేరుతున్నారా లేదా అని స్పష్టం చేయాలని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎంర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను శివచంద్రారెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు ఆయన తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. తాను గతంలో అప్పులు చేసి ఐపి పెట్టానని ఆయన అన్నారు ఆతర్వాత తాను తిరిగి చెల్లించిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఆయన అన్న రమణారెడ్డి విషయాన్ని పదేపదే ప్రస్తావించే శివచంద్రారెడ్డి అతని అన్న కుమారునికి ఏ విధమైన న్యాయం చేశారో తెలపాలన్నారు. అతని వెంట వున్న ఇరువురు నాయకులు ఇప్పటికే టిడిపి లో చేరారని, వైఎస్ఆర్ కు వీరాభిమానిగా పేర్కొనే ఈయన కూడా త్వరలో టిడిపి లో చేరే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక,మద్యం మాఫియాలో మునిగిన జగన్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

కుటుంబ పాలన చేస్తున్నాయని, బీజేపీ దానికి వ్యతిరేకమని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏపీలో బీజేపీ సర్కారు ఏర్పడుతుందన్న విశ్వాసం ప్రజల కళ్లలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి ఆరోపణలు వచ్చాయని, కానీ బీజేపీ హయాంలో ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఇప్పటివరకూ కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చామని.. మూడోసారి కూడా 400 సీట్లు వస్తాయని విశ్లేషకులు చెప్తున్నారని అన్నారు. మేనిఫెస్టోలో బీజేపీ ఏం చెప్తుందో, అది చేసి చూపిస్తుందని హామీ ఇచ్చారు. ఆర్టికల్ 370ను (ంసబితిఇ్ష౹÷ 370) రద్దు చేసి కశ్మీర్‌ను దేశంలో అంతర్భాగం చేశామని, ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేశామని పేర్కొన్నారు. 2022 నాటికి భారత్ ప్రపంచంలో ఐదో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2027 నాటికి మూడో స్థానానికి చేరుతుందని ఆర్థిక సంస్థలు చెప్తున్నాయని తెలిపారు. 40 ఏళ్ల క్రితం అంతరిక్ష రంగంలో విదేశాలపై ఆధారపడేవారన్నారు. గగన్‌యాన్ , మంగళ్‌యాన్ వంటివి కాంగ్రెస్ చేయలేదని అన్నారు. అవినీతి నిర్మూలన జరగాలన్నా, పెట్టుబడులు రావాలన్నా.. బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో పురంధేశ్వరి, సిఎం రమేశ్, జివిఎల్ తదితరులు పాల్గొన్నారు.

## మిరప పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలి



పెద్దకడబూరు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :

రైతులు పండించిన మిరప పంటను గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దకడబూరు గ్రామ శివారుల్లో రైతులు కల్లాల్లో ఆరబెట్టిన మిరపను సిపిఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా అరకొర పండిన మిరపను రైతులు కంటికి రెప్పలా కాపాడుకొన్న చివరికి గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి లక్ష రూపాయలు దాకా పెట్టుబడి పెట్టినారని తెలిపారు. పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక పోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే క్వింటాళ్లకు 50 వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మార్చి 2న కర్నూలులో జరిగే ఉమ్మడి జిల్లాల జనరల్ బాడీ సమావేశానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, రైతులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం



పెద్దకడబూరు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :

పెద్దకడబూరు మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో మిరప అమ్ముకోవడానికి బ్యాడిగకు వెళ్లి దావనగేరి దగ్గర టెంపో బోల్తా పడి మృతి చెందిన రైతుల మృతదేహాలకు మంగళవారం మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ బీసీ నాయకులు మాధవరం రాఘవేంద్రరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహులు, ఈరన్న, హనుమన్న, మాదేవప్ప, వెంకటేశ్వర్లు, అంజినయ్య, పెద్ద ఈరన్న, లక్ష్మయ్య, కౌలుట్ల, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పెట్టిన కేసులకు తాము భయపడం



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27, (శ్రీచక్ర) :**

పొద్దుటూరు పోలీసులు తమపై అన్యాయంగా అక్రమంగా కేసు నమోదు చేశారని అలాంటి కేసులకు తాము భయపడమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక అన్నా క్యాంటీన్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తమపై కేసు నమోదు చేయడం సరికాదన్నారు. నకిలీ డాక్యుమెంట్లతో స్థలం విక్రయించిన ఫిర్యాదుదారులు తిరిగి డబ్బు చెల్లించే విషయంలో అన్న క్యాంటీన్ కు వారే స్వయంగా వచ్చారని, ఫిర్యాదు దారులను గౌరవంగా కూర్చోబెట్టి చర్చించామన్నారు. ఫిర్యాదు దారిని పై దాడి చేశామని కొట్టామని చెప్పడంలో ఒక్క శాతం కూడా వాస్తవం లేదని, అన్న క్యాంటీన్లో 20 సీసీ కెమెరాలు ఉన్నాయని స్పష్టం చేశారు. తమపై రాత్రి వరకు ఎలాంటి కేసు లేదని, కానీ ఉదయానికి మా పేర్లు ఎఫ్ ఐ ఆర్ లో ఎలా వచ్చాయో తెలియడం లేదన్నారు. ఖచ్చితంగా పోలీసులపై ప్రైవేటు కంప్లైంట్ వేస్తామని తెలిపారు. కేవలం రాజకీయ దురుద్దేశంతో తమపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తాయార్, మాజీ కౌన్సిలర్ బాబయ్య, నాయకులు పాల్గొన్నారు.

## 12వ వార్డు ప్రజలు ఏకపక్షంగా తీర్పునిస్తారు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**

12వ వార్డులో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమం ఆయిల్ మిల్ ఖాజా చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఏకపక్షంగా తీర్పునిస్తారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు.మంగళవారం స్థానిక 12వ వార్డులో సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మరియు వారి సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఉదయం ఏడు గంటల 20 నిమిషాల నుంచి వార్డులో ఎన్నికల ప్రచారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లఎమ్మెల్యే రాచమల్లుకి 12వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా వారి అనుచరులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మైనార్టీలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని తెలిపారు. 12 వార్డులో దాదాపు 80 శాతం మంది పేద ప్రజలు జీవిస్తున్నారని, అందునా అధిక శాతం పేద, మధ్య తరగతి ప్రజలే వుండటంతో ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు అందాయన్నారు. గత వార్డుల లాగానే 12వ వార్డు లో ప్రజలు తమని ఘనంగా ఆదరించారని తెలిపారు. జగన్ పాలన దక్షత, తాను నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధి, తమ స్థానిక నాయకత్వ పటిమ తన విజయాన్ని నల్లేరు పై నడకను చేశాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో వైసీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమను మరోసారి గెలిపించేందుకు ప్రజలు సిద్దం గా వున్నారని, ఇది ఎన్నికల ఫలితాల నాటికి స్పష్టం అవ్వక తప్పదన్నారు. ఈ వార్డులో దాదాపు 21.35 కోట్ల సంక్షేమం, 1.20 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్, వైస్ ఛైర్మన్ సి.ఎస్.ఖాజామోహిద్దీన్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఎ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, నాయకులు గోసా మనోహర్, వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు హనీఫ్, నిజాం,హిబ్రీస్, గైబుసా,ఉస్మాన్, ఖాదర్,ఆసిఫ్, సాదక్, వైఎస్ఆర్సిపి అభిమానులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, మహిళ నాయకురాల్లు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును గెలిపించండి

- సీఎం సురేష్ నాయుడు

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27, (శ్రీచక్ర) :**



చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకొని సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడును అధికారంలోకి తీసుకురావాలని టిడిపి రాష్ట్ర నాయకులు సి. ఎం. సురేష్ నాయుడు ప్రజలకు వివరించారు. మంగళవారం స్థానిక స్థానిక మున్సిపల్ గ్రౌండ్ లోని కొత్త కూరగాయల మార్కెట్ లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, రాజుపాలెం మండలం మాజీ ఎంపీపీ శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ పట్టణ అధ్యక్షులు ఈ. వి. సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, 9 వార్డ్ ఇంచార్జి బిటెక్ బాషా, 8 వార్డ్ ఇంచార్జి చెన్నయ్య, 18 వార్డ్ ఇంచార్జి ఖాదర్ బాషా, షైక్ అన్సర్, పూల బాషా, ముక్తుజ్ హుస్సేన్, బాషా, 19 వార్డ్ కౌన్సిలర్ షేక్ మునీర్, విమల్, పీటర్ రఫీ, 13 వార్డ్ ఇంచార్జి షబ్బీరి, 23,24, వార్డ్ ఇంచార్జి టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖలీల్ భాషా, షేక్ ఖాదర్ వల్లి, జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ జిలాన్ భాష , కడప జిల్లా పార్లమెంటు మైనారిటీ సెక్రటరీ మహబూబ్ బాషా, బీటెక్ భాష, ఖలీల్, బషీర్, రసూల్, దాదా పీర్, మైను, మస్తాన్, సారధి నాయుడు, గుర్రం రవి జన సేన వంశీ, దస్తగిరి, నిజాం జన పెద్దలు వంశీ, నాయబ్ రసూల్,ఉమా రెడ్డి వెంకటరమణ నాయుడు, రమణారెడ్డి, కృష్ణయ్య నాయుడు, జయరాజ్, హిదాయత్, పొద్దుటూరు తెలుగు యువత కార్యదర్శి,టీడీపీ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఒంగోలులో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ



**ప్రకాశం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**

ఒంగోలులో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ సూపర్ 6పథకాలు ప్రచారంతో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, ఆధ్వర్యంలో టీడిపి నాయకుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ ఆదేశాలు మేరకు మంగళవారం 35వ డివిజన్ 93, బూత్‌లో తెలుగుదేశం,జనసేన, ఉమ్మడి అభ్యర్థి దామాచర్ల జనార్దన్ రావు గెలుపు కోసం ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలని ఓటర్లకు తెలియజేస్తూ, దామాచర్ల జనార్దన్ రావు ని ఆశీర్వదిస్తూ మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు మీద వేసి అఖండ మెజార్టీ చేకూర్చవలసిందిగా 93 బూతు ఓటర్ మహాశయులు నుకోరుతూ ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానిలో 35 డివిజన్ అధ్యక్షులు ఎస్ఎటి రాజేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామరాజు గడ్డ కుసుమ కుమారి క్లస్టర్ ఇంచార్జీ గార్లపాటి శ్రీనివాస్ రావు 153 బూత్ ఇంచార్జ్ మల్లిపెద్ది నాగేశ్వరరావు 93 బూత్ ఇంచార్జ్ గుండె బొమ్మ వెంకట్రావు 94 బూత్ ఇంచార్జ్ పోతినేని వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు కాకర్ల అంజయ్య తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్స్ నగర కార్యదర్శి నాగేశ్వరరావు నాయక్ ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు మన్నేపల్లి హరికృష్ణ రాయపాటి వెంకటేశ్వర్లు మారెళ్ల వాసు బాబు, సిరిగిరి వెంకట రావు,జెనసేన నాయకులు, సాయి టీమ్, బోలా కుమార్,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఓటర్లను కనీసం ఐదారుసార్లు కలవాలి

- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి: జగన్

**మంగళగిరి,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి క్యాడర్ కు సీఎం జగన్ కీలక సూచనలు చేశారు. మీ బూత్ కమిటీల పరిధిలో ఉన్న ఓటర్లను ఎన్నికల లోపు కనీసం ఐదారు సార్లు కలవండి. మనం చేసిన, చేసే మంచి పనులు చెప్పండి. బూత్ స్థాయిలో పార్టీని వీలైనంత తొందరగా యాక్టివేట్ చెయ్యాలి. సోషల్ మీడియాలో పార్టీ క్యాడర్ క్రియాశీలకంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. తమ తమ బూత్ కమిటీల పరిధిలో ఉన్న ఓటర్లను ఎన్నికల లోపు ఐదుసార్లు కలవాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వ పథకాలను, పనులను ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు. చిన్న చిన్న మార్పులు తప్ప.. ఇంఛార్జిలే అభ్యర్థులుగా ఉంటారని సీఎం జగన్ స్పష్టం చేశారు. వైసీపీ నేతలంతా ప్రజల్లోకి వెళ్లాలని సీఎం జగన్ ఆదేశించారు. అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రస్తుతం ఎవరైతే ఇంఛార్జిలుగా ఉన్నారో వారే అభ్యర్థులుగా ఉంటారని జగన్ చెప్పారు. ఒకటి లేదా రెండు చోట్ల మాత్రమే మార్పులు ఉంటాయి తప్ప.. మిగతా చోట్ల ఇంఛార్జులే అభ్యర్థులుగా కొనసాగుతారని జగన్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఏ వ్యూహంతో ముందుకెళ్లాలి? ఎన్నికలను ఏ విధంగా ఎదుర్కోవాలి? అన్న దాని గురించి సుదీర్ఘంగా గంటన్నర పాటు సీఎం జగన్ మాట్లాడారు. ఈ సమావేశంలో బూత్ కమిటీలను బలోపేతం చేయడంపై వైసీపీ శ్రేణులకు ఐప్యాక్ టీం ప్రజెంటేషన్ ఇచ్చారు. మార్చి 15లోపు బూత్ కమిటీలను పూర్తి స్థాయిలో యాక్టివేట్ చేయాలని రూట్ మ్యాప్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఉన్న కమిటీలు సోషల్ మీడియాలో ఏ విధంగా యాక్టివ్ గా ఉండాలి.. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలో, విపక్షాలు చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు దిశానిర్దేశర చేశారు. ఇదిలా ఉంటే 90 శాతం వరకు వైసీపీ బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తోంది. మిగిలిన వాటిని కూడా వారం రోజుల్లో చేయాలని చూస్తోంది.

## మున్సిపల్ కమిషనర్ బదిలీ



**చీరాల, ఫిబ్రవరి 27(శ్రీచక్ర) :**

చీరాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న విజయసారధి పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు కు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయన స్థానంలో విజయనగరం జిల్లా పార్వతిపురంలో పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ సింహాచలం ను చీరాలకు నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.గత 15 రోజుల క్రితమే చీరాల మునిసిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మునిసిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది,వార్డ్ సభ్యులు,చైర్ పర్సన్,మున్సిపల్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో కౌన్సిల్ హాల్ నందు అభినందన వీడ్కోలు సభ జరగగా ఘనంగా సత్కరించటం జరిగింది. అనంతరం చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ... అనతి కాలంలోనే అందరి మన్ననలు చోరగున్న ఏకై క కమిషనర్ గా విజయసారధి అని కొనియాడారు.వారుఎలక్షన్ అనంతరం చీరాల మునిసిపల్ కమిషనర్ గా రావాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధముగా అటెండర్ స్థాయి నుంచి బిల్లు కలెక్టర్ వరకు దాదాపు 40 సంవత్సరాలు మున్సిపాలిటీకి ఎన్నో సేవలు అందిస్తూ విధులు నిర్వహిస్తున్న టి.చెన్నయ్య వార్డ్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ( బిల్లు కలెక్టర్)రిటైర్డ్ అయిన సందర్భంగా వారిని కూడా ఘనంగా సత్కరించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్ డోర్ మరియు ఔట్ డోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ యూనియన్ కమిటీ



**ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**

ఎర్రగొండపాలెం పట్టణం లోని ఎన్జీవో కాలని నందు గల క్రీస్తు సంఘము చర్చ్ బిల్డింగ్ నందు ఎర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ కమిటీ అధ్యక్షులు బ్రదర్ సన్నెపోగు సుందర్రాజు ఆధ్వర్యంలో నెలవారి సహవాస కూడిక జరిగినది, ఈ మీటింగులో ఐదు మండలాల అధ్యక్షులు మరియు కార్యవర్గ కమిటీ సభ్యులు ఐదు మండలాలలో మండల హెడ్కొంటర్స్ నందు కమిటీ హాల్స్ బరియల్ గ్రౌండ్స్ గురించి మాట్లాడటం చర్చించడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, త్రిపురాంతకం మండల అధ్యక్షులు రెవ. పల్లెపోగు డగ్లస్ మరియు నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు రెవ. రావూరి ఆనందరావు , జనరల్ సెక్రటరి బ్రదర్. చాట్ల గంగయ్య , జాయింట్ సెక్రటరి రెవ. కొండెపోగు సామ్యేల్ సలహదారులు రెవ. వీరదాసు ఆశీర్వాదము ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్ మాకం జాన్ పాస్టర్ చాట్ల కోటయ్య మరియు నియోజకవర్గ యూనియన్ కమిటీ సభ్యులు, పాస్టర్స్ పాల్గొనడం జరిగినది.

శ్రీచక్ర

బుధవారం । ఫిబ్రవరి । 28 । 2024
Wednesday । 28 । February । 2024
email: sreechakratelugu@gmail.com



# దివ్యాంగుల ఆశ్రమం నందు స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవ వేడుకలు

**కనిగిరి, ఫిబ్రవరి 27(శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతం గార్లపేట రోడ్డు శ్రీ వెంకటేశ్వర దేవస్థానం దగ్గర నెలకొల్పబడిన శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల ఆశ్రమం నందు శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దోసపాటి నరసయ్య ముందుగా దివ్యాంగులకు మూడు సంవత్సరాల ఆర్.టి.సి రాయితీ బస్సు పాసులను అందజేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి లావాపేక్ష లేకుండా సమాజ పరిస్థితులకు మెరుగుపరచడానికి పనిచేసే స్వతంత్ర సమూహం ఎన్జీవో అని, నిస్వార్ధంగా జనం కోసం పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు నిస్వార్ధ సమాజ సేవకులకు సంస్థలకు తోడుగా నిలిచి సేవలకు సహకారం అందించే దాతలకు, ప్రజలకు, ప్రజల ఆలోచనలకు ఎప్పుడూ దగ్గరగా ఉండి ఎలాంటి అధికారం, ఆదాయం లేకుండా జనం కోసం ఖర్చు చేసే ఏ ఒక్క రూపాయి వృధా కాదు. ఆ భగవంతుడి ఆశిస్సులు, జనం అండ మనక్కెప్పుడూ ఉంటాయి అని అయన అన్నారు.ప్రపంచ ఎన్జిఓ దినోత్సవం ఎల్లప్పుడూ ఫిబ్రవరి 27. "ప్రభుత్వేతర సంస్థ" అనే పదం "ఎన్జిఓ"గా సంక్షిప్తీకరించబడింది, ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవం యొక్క ఉద్దేశ్యం ఈ స్వయంప్రతిపత్త సంస్థలు అందించిన ముఖ్యమైన సహకారాలు మరియు ముఖ్యమైన ప్రభావాలను గుర్తించడం, స్మరించుకోవడం మరియు జరుపుకోవడం. భూగోళంపై ఉంది. సాపేక్షంగా ఇటీవలి అభివృద్ధి అయినప్పటికీ లాభాపేక్షలేని సంస్థలు (ఎన్జిఓ లు) సుదీర్ఘ చరిత్రను కలిగి ఉన్నాయి. ఆధునిక ప్రపంచంలో, వారి ప్రభావం విస్తరిస్తోంది మరియు అవసరమైన చోట మంచి మెరుగుదలలను తీసుకువస్తోంది. ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 27న జరిగే గుర్తింపు పొందిన అంతర్జాతీయ సెలవుదినం. ఎన్ జి ఓ రంగంలో ప్రపంచవ్యాప్తంగా సామాజిక కారణాల కోసం అవిశ్రాంతంగా పని చేసే వారందరినీ అంతర్జాతీయ దినోత్సవం సత్కరిస్తుంది మరియు సమాజానికి వారి ప్రాముఖ్యతను గుర్తిస్తుంది. ప్రపంచ,ఎన్జిఓ దినోత్సవాన్ని న్యూజిలాండ్ మరియు ఆస్ట్రేలియా నుండి ఉత్తర మరియు దక్షిణ అమెరికా వరకు ప్రతి సంవత్సరం జరుపుకుంటారు, ఎన్ జి ఓ రంగం నుండి మద్దతుదారులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల నుండి నాయకులు, బహుపాక్షిక మరియు ద్వైపాక్షిక సంస్థలు, స్థానిక సంఘాలు, విద్యావేత్తలు, విద్యార్థులు మరియు విషయ నిపుణులను ఏకం చేస్తారు. ఈ కార్యక్రమంలో సమస్థ జనరల్ సెక్రెటరీ డి సంధ్య, కనిగిరి మండల దివ్యాంగుల అధ్యక్షులు పాలూరు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఇంద్రకంటి, దేవ సహాయం, ఇండ్ల వెంకట రమణయ్య సంస్థ సభ్యులు కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే
- తెలుగుదేశం, జనసేన కూటమి గెలుపుఖాయం



**కందుకూర్, ఫిబ్రవరి27(శ్రీ చక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మొదటి విడతగా విడుదల చేసిన 94 మంది అభ్యర్థుల జాబితాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అధికశాతం సీట్లు కేటాయించి సామాజిక న్యాయం పాటించారని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎస్సీ , ఎస్టీ , బీసీ మైనారిటీలకు పార్టీ పదవులలోను , ప్రభుత్వ పదవులలోను సముచిత స్థానం కల్పించి రాజకీయంగా , ఆర్థికంగా , సామాజికంగా అభివృద్ధి చేస్తూ వస్తుందని మోషే గుర్తుచేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనారిటీ ఎమ్మెల్యే అభ్యర్థులను వేరే అసెంబ్లీ నియోజకవర్గాలకు మారుస్తూ వారిని అవమానిస్తున్నారని మోషే మండిపడ్డారు. సామాజిక న్యాయం పాటిస్తూ తెలుగుదేశం , జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ కు మోషే అభినందనలు , ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ ప్రజలు ఏకమై తెలుగుదేశం , జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం , ఆవశ్యకత ఉందని మోషే పిలుపునిచ్చారు. భావితరాలకు భవిష్యత్తు ఉండాలన్నా , రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా , ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనారిటీ ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందాలన్నా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతాయని మోషే ఆశాబావం వ్యక్తంచేశారు. సామాజిక న్యాయానికి తూట్లు పొడిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని , జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలుగుదేశం , జనసేన కూటమి ఆధ్వర్యంలో ఇంటికి సాగనంపుతామని మోషే హెచ్చరించారు.

# సంగం బ్యారేజ్ వద్ద నిరసన వ్యక్తం చేసిన నారాయణ యువసేన



**సంగం, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :**

మండల కేంద్రమైన సంఘం పట్టణ పరిధిలో ఏర్పాటుచేసిన గౌతమి రెడ్డి బ్యారేజీ వద్ద. తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ యువసేననిరసన వ్యక్తం చేశారు. నారాయణ యువసేన నాయకులు నెల్లూరు నుండి తరలివచ్చిన నాయకులు పలువురు మాట్లాడుతూ సంఘం బ్యారేజీ పనులు తెలుగుదేశం పార్టీ పాలన కొనసాగినప్పుడు అభివృద్ధి పనులు జరిగినాయి అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన సమయంలో బ్యారేజీ పనులు ఏ ఒక్కటి జరగలేదని ఇప్పటికీ అరకొరగానే మిగిలిపోయాయని వారు అన్నారు. రాబోవు రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారం లేక వస్తే బ్యారేజీ పనులు పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేస్తామని ఈ సందర్భంగా పలువురు యువసేన నాయకులు అన్నారు. నారాయణ యువసేన నెల్లూరు నుండి భారీ జన సమీకరణతో బ్యారేజ్ వద్ద నిరసన వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి పాలనలో విసుకు చెందేపోయారని తెలుగుదేశం పార్టీ పాలన అధికారం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ యువసేన ఆధ్వర్యంలో పలువురు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు దాటుతు కారు ఢీకొని విద్యార్థినిని మృతి



**సంగం, ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

సంగం మండలం వెంగారెడ్డిపాలెం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న గుండాల సంధ్య పాఠశాల వదిలి తరువాత ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న క్రమం లో నెల్లూరు నుండి సంగం వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన విద్యార్థిని వెంటనే బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాలకు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థిని సంధ్య మృతి చెందింది. అప్పటి దాకా పాఠశాలలో చలాకీగా నవ్వుతూ ఆడుకుంటూ ఉన్న విద్యార్థిని మృతి తో ఆ గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న సంగం ఎస్ఐ నాగార్జున రెడ్డి బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాలకు చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సంఘం ఎస్సై తెలిపారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం

**ఎమ్మెల్సీ దేశిపతి శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కూడా పటిష్టంగా ఉండాలి. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను అంచనా వేసుకొని ముందుకు వెళ్దామని, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ నియోజకవర్గస్థాయి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో బోయినపల్లి వినోద్ కుమార్తో కలిసి పాల్గొన్నారు.అనంతరం దేశపతి మాట్లాడుతూ..ప్రజలు బీఆర్ఎస్ను వద్దనుకోలేదు. 39 సీట్లతో చరిత్రలో ఇంత పెద్ద బలమైన ప్రతిపక్షం ఎప్పుడు కూడా లేదన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని సజీవంగా ఉంచి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో..మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. బండి సంజయ్ గెలుపొంది వేములవాడ నియోజకవర్గానికి ఏమీ ఒరగబెట్టేది లేదన్నారు. ప్రతి కార్యకర్త వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి వినోద్ కుమార్ను గెలిపించుకుందామన్నారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అండగా నిలుస్తానని హామీనిచ్చారు.

# రుణమాఫీపై బహిరంగ చర్చకు రావాలి

- రూ.34 వేల కోట్ల రుణమాఫీ ఎలా చేస్తారు
- విజయసంకల్ప యాత్రలో ఈటెల రాజేందర్

**మెదక్,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.34 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని ఎలా సాధ్యమని మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఈ విషయంపై సీఎం రేవంత్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మంగళవారం నాడు బీజేపీ విజయ సంకల్ప యాత్ర మెదక్ చేరుకున్నది. ఈ యాత్రలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ... మహిళలకు ఫ్రీగా బస్సు ప్రయాణం జరగాల్సిందే... కానీ ఆటో డ్రైవర్లకు రేవంత్ ప్రభుత్వం ఇస్తామన్న రూ.12 వేల సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో మోదీ సర్కార్ ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా రూ.10 లక్షలు ఇస్తుందని వినియోగించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.తెలంగాణ వచ్చినప్పుడు తాగుడుతో వచ్చే ఆదాయం రూ.10,700 కోట్లు.. నేడు రూ.45 వేల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పారు. మహిళల కోసం వెంటనే బెల్ట్ షాపులు మూసేయాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ లక్ష రుణమాఫీ చేయకుండా బోల్తా పడ్డారని అన్నారు. సీఎం రేవంత్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అన్ని డిక్లరేషన్లు ఇచ్చారని ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. ప్రజలు గోల్ మాల్ కారని.. కాంగ్రెస్‌ను గోల్ మాల్ చేస్తారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. దేశబార్డర్‌లో మోదీ ప్రభుత్వం వచ్చాక ఆర్మీలు ప్రశాంతంగా ఉంటున్నారని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే మత కల్లోలాలు జరుగుతాయని ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. రాబోయే రోజుల్లో బీజేపీకి ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని ఈటల రాజేందర్ కోరారు.

# చంద్రబాబుతో ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల భేటీ



**కొండేపి, ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

టీడీపీ అధినేత చంద్రబాబును ఏపీయూడబ్ల్యూజే (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) ప్రతినిధులు కలిశారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై చంద్రబాబుకు వినతిపత్రం అందించి అందులోని అంశాలను మేనిఫెస్టోలో అంశాలను పొందుపర్చాలని కోరారు. జర్నలిస్టుల సంఘం ప్రతినిధుల సమస్యలను విన్న చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను మళ్లీ ప్రవేశపెడతామని జర్నలిస్టులకు హామీ ఇచ్చింది. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు ఉచిత వాతావరణం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయూ జాతీయ కార్యదర్శి సోమ సుందర్, చావా రవి తదితరులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం బీజేపీలో భగుమన్న అసంతృప్తి




**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 27(శ్రీచక్ర) :**

ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు పీవీ శివారెడ్డి సమక్షంలోనే యర్రగొండపాలెం బీజేపీ ఇంచార్జ్ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మాకు ప్రస్తుత ఇంచార్జ్ ను తప్పించి లోకల్ గా ఉన్నవారికి ఇంచార్జ భాత్యతలు ఇవ్వాలని స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు రెండు వర్గాలుగా చీలి భాహా భాహికి దిగారు.

# రంపచోడవరం టిడిపిలో టికెట్ టెన్షన్

## మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన

- 144 మందికి ఉద్యోగ అవకాశాలు





**చింతూరు,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

చింతూరు ఐటిడిఏ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ( ఏపీఎస్ఎస్ డిసి )సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది.మంగళవారం ఎర్రంపేటలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు విలీన మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొనడం జరిగింది.ఈ మెగా జాబ్ మేళాను చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య ప్రారంభించడం జరిగింది.ముఖ్యఅతిథిగా చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా హాజరయ్యారు.ఈ జాబ్ మేళాకు 454 మంది నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేయించుకోక 311మంది హాజరయ్యారు.మదర్ అండ్ ఫాదర్ ఓం నర్సింగ్ సర్వీసెస్ లో 52మంది,అపోలో ఫార్మసీ లో 12మంది,ముత్తూట్ ఫైనాన్స్ లో ముగ్గురు,మోహన్ స్పిన్ టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో 10మంది,డైకిన్ లో 10మంది,జీకే స్మార్ట్ సొల్యూషన్ 9మంది,నవత రోడ్డు ట్రాన్స్ పోర్ట్ లో 20మంది, పేటీఎం లో 26మంది,తవో లో ఇద్దరికీ ఉద్యోగాలు లభించాయి.పలు కంపెనీలో మొత్తంగా 144మందికి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించడం హర్షించదగ్గ విషయం.అలాగే మరో 48మందికి రెండో విడత ఇంటర్వ్యూకు ఎంపిక అవ్వడం జరిగింది.విలీన మండలాల్లోని నిరుద్యోగ యువతకు రానున్న రోజుల్లో మరిన్ని మెగా జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య తెలిపారు.పలు కంపెనీల్లో 144మంది ఉద్యోగాలు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి సంగీత,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి ప్రశాంత్ కుమార్,రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, చింతూరు ఎంపీపీ అమల,వైస్ ఎంపీపీ సుధాకర్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బిజెపి కోర్‌కమిటీ భేటీ

- వచ్చే ఎన్నికలే అజెండాగా చర్చ

**విజయవాడ,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

బీజేపీ కోర్ కమిటీ మంగళవారం నాడు సమావేశం అయింది. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఏపీ ఎన్నికలకు సంబంధించిన విషయాలపై మాట్లాడారు. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ బీజేపీ నేతలకు, క్యాడర్‌కు దశా, దిశా నిర్దేశించారు. టీడీపీ - జనసేన పొత్తుల గురించి కూడా చర్చించినట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వ పథకాలకు జగన్ ప్రభుత్వం తన పథకాలుగా ప్రచారం చేసుకుంటుందని నేతలు రాజ్ నాథ్ సింగ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బొమ్మలను కేంద్ర పథకాలపై వేయడం లేదని చెప్పారు. బియ్యం విషయంలోనూ ఇదే విధంగా వ్యవహరిస్తోందని రాజ్ నాథ్ సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ బలోపేతంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని సూచించారు. బీజేపీని ఏపీలో బలోపేతం చేసే దిశగా ప్రతిఒక్కరూ కష్టపడాలని చెప్పారు. కేంద్ర పథకాలను ప్రతి ఒక్కరికి చేరువ చేయాలని చెప్పారు. 2029లో ఏపీలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో అధికారం చేపట్టే దిశగా బీజేపీ సైనికులు పనిచేయాలని రాజ్ నాథ్ సింగ్ సూచించారు. పురందేశ్వరి, సిఎం రమేశ్, సత్యకుమార్ తదితరులు భేటీలో పాల్గొన్నారు.









- టిక్కెట్ దక్కేది ఎవరికో ?
- టిడిపి కార్యకర్తలలో ఎడతెరిపిలేని ఉత్కంఠ
- దూసుకుపోతున్న వంతల రాజేశ్వరి

**చింతూరు,ఫిబ్రవరి 27(శ్రీచక్ర):**

రంపచోడవరం నియోజకవర్గంలో టిడిపిలో ఉన్న ఆధిపత్య పోరు వలన అధిష్టానం ఎమ్మెల్యే టిక్కెట్ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తుంది.టిడిపి జనసేన పొత్తు వలన రంపచోడవరంలో ఈసారి టిడిపి జెండా ఎగురవేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక పై క్షేత్రస్థాయి నుండి ప్రజాభిప్రాయం సేకరించి,గెలిచే అభ్యర్థికే సీటు కేటాయించాలనే ఉద్దేశంతో అధిష్టానం అడుగులు వేస్తుంది.రంపచోడవరం ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రస్తుత టిడిపి ఇన్చార్జ్ వంతల రాజేశ్వరి,మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వర్లు,కొత్త అభ్యర్థి మిరియాల శిరీష దేవి మధ్య పోటీ తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తుంది.టిడిపి అధిష్టానం ఐవీఆర్ సర్వే ద్వారా ఎమ్మెల్యేగా మీకు ఏ అభ్యర్థి కావాలో తెలియజేయండి అంటూ చంద్రబాబు నాయుడు వాయిస్ కాల్ తో నియోజకవర్గంలోని ప్రజలకు ఫోన్ కాల్స్ వస్తున్నాయి.ఈ సర్వే లో మెజారిటీ ఓటు ఎవరికి వస్తుందోనని పోటీ పడుతున్న అభ్యర్థులలో ఒకింత ఆందోళన కలిగిస్తుంది. ఐ వి ఆర్ సర్వేలో తమ నేతలకే మద్దతు తెలపాలంటూ సోషల్ మీడియాలో ఆయా వర్గాలకు చెందిన నాయకులు ప్రజలను ప్రాధేయ పడుతున్నారు.టిడిపి అధిష్టానం ప్రకటించిన మొదటి లిస్టులో రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి పేరు ప్రకటించకపోవడంతో టిడిపి కార్యకర్తలలో ఎడతెరిపిలేని ఉత్కంఠ నెలకొంది.ఎన్నికల షెడ్యూల్ కు మరికొన్ని రోజులే సమయం ఉన్నప్పటికీ, ఇంకా ఎమ్మెల్యే అభ్యర్థిని టిడిపి అధిష్టానం నిర్ణయించకపోవడం పట్ల తెలుగు తమ్ముళ్లలో ఒకింత అసహనం మొదలైనట్లు తెలుస్తుంది.ఈ నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీ బలంగా ఉండటం,ఆ పార్టీని నిలువరించాలంటే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక పై అధిష్టానం త్వరగా నిర్ణయం తీసుకుంటే ప్రజల్లోకి వెళ్లి ప్రచారం ముమ్మరం చేసి టిడిపి గెలుపుకు పునాదులు వెయ్యొచ్చని టిడిపి శ్రేణులు భావిస్తున్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి నిర్ణయం పై టిడిపి అధిష్టానం అలసత్వం ప్రదర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని భావన సైతం టిడిపి శ్రేణులలో వినిపిస్తుంది.

**ప్రజలలోకి దూసుకుపోతున్న వంతల రాజేశ్వరి..**

రంపచోడవరం నియోజకవర్గ ప్రస్తుత ఇన్చార్జి వంతల రాజేశ్వరి బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలలో దూసుకుపోతున్నారు.నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో సైతం పర్యటించి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలిసేలా చేస్తూ టిడిపి విజయానికి కృషి చేయాలని పిలుపునిస్తున్నారు. వంతల రాజేశ్వరి 2019 నుండి ఈ నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి విశేషమైన కృషి చేసారు.ఒక్కసారి టిడిపికి అధికారం ఇస్తే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానంటూ ప్రజలకు హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు.

**గట్టి పోటీనిస్తున్న మిరియాల శిరీష దేవి..**

రంపచోడవరం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే టికెట్ రేసులో మిరియాల శిరీష దేవి పేరు సైతం గట్టిగా వినిపిస్తుంది. శిరీష దేవి కి చెందిన వర్గం టిడిపి అధిష్టానం వద్ద ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్నట్లు వార్తలు వినబడుతున్నాయి.వంతల రాజేశ్వరి,శిరీష దేవిల మధ్య ఎమ్మెల్యే టికెట్ రేస్ నడుస్తున్నట్లు తెలుస్తుంది.

# చంద్రబాబు ఆదేశిస్తే టీటీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా రామచంద్రపురంలో పోటికి సిద్ధం!

- టిడిపి రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి

**రామచంద్రపురం, ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రామచంద్రపురం టీడీపీ తరపున జనసేన-టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా పార్టీ అదినేత చంద్రబాబు నాయుడు అవకాశం కల్పిస్తే తాను సిద్ధంగా ఉన్నట్లు టీడీపీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డా.చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈమేరకు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం పాత బస్టాండ్ వద్ద సుఖీభవ చారిటబుల్ ట్రస్ట్, అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న అధ్యక్షతన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా ప్రజాసేవలో తనవంతుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అలాగే తన బంధు వర్గం అంతా కూడా రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన వారే అధికంగా ఉన్నారని ఇక్కడ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశిస్తే ఇక్కడి నుంచి బరిలో దిగడానికి సిద్ధంగా ఉన్నానని అలాగే ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలతో సన్నిహితంగా ఉంటూ పార్టీ విజయానికి కృషి చేస్తానని ఈసందర్భంగా తెలిపారు ప్రస్తుతం ఇక్కడ పార్టీ ఇన్చార్జిగా ఉన్న శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం కి సీటు ఇవ్వని పక్షంలో స్థానిక ప్రజలు పార్టీ ముఖ్య వర్గం డాక్టర్ చప్పిడిని నియోజకవర్గ నుంచి పోటీ చేయాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సుమారు నాలుగు సంవత్సరాల నుంచి సుఖీభవ చారిటబుల్ ట్రస్ట్ ఇక్కడ ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు సహాయపడాలనే ఉద్దేశంతో ఇక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రతి నెల వారికి వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా నెలకు సరిపడా మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్న ట్రస్ట్ అధ్యక్షులుతో పాటు సభ్యులు ఎంతో అభినందనీయులని అన్నారు .అదేవిధంగా ఇక్కడ ప్రతిరోజు ఉచిత అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని ఇటువంటి ట్రస్టులను స్వచ్ఛంద సంస్థలను మనం ఎళ్ళవేలలా ప్రోత్సహించినప్పుడు వారు ఇంకా ఎంతోమంది పేద ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన వారమవుతామని అన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకన్న మాట్లాడుతూ సుమారు నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరానికి ఎంతోమంది సహాయ సహకారాలు అందజేయడం జరిగిందని సుమారు రామచంద్రపురం పట్టణం చుట్టుపక్కల 30 నుండి 40 గ్రామాల వరకు ప్రజలు వచ్చి ఇక్కడ ప్రతినెల వైద్య సహాయం పొందుతున్నారని ఇంకా రాబోయే రోజుల్లో దీన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి, డాక్టర్ కే .వి .వి .సత్యనారాయణ, (సత్తిబాబు)డాక్టర్ ఇషా దీప్తి సుమారు 6 వందల మంది రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కరప మండలం అధ్యక్షులు దేవు వెంకన్న, అలై వనుం ఉపేంద్రనాథ్, నాగమణి,ఈతా ప్రసాద్, నేదూరి శేషగిరి, శ్యామల, కొయ్యా బంగారుబాబు, జక్కంపూడి కృష్ణ, మారెళ్ల రజని,బుల్లబ్బులు, యాగా రాంబాబు, దూళి ప్రభాకర్,యాగ దుర్గారావు, దండు బోయిన త్రిమూర్తులు, నక్కా చంద్రరావు పాల్గొన్నారు, ప్రసాదజీ, నేదునూరి శ్రీనివాసరావు, నేదూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.








# సమాజం మార్పు కోసం చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో విద్యార్థులు పోరాడాలి!



- పీడీఎస్‌యూ నాయకులు బి.సిద్ధూ

**రామచంద్రపురం, ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

భారత జాతీయోద్యమ విప్లవకారుడు, మాతృదేశ విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో విద్యార్థులు సమాజ మార్పు కోసం పోరాడాలని పిడిఎస్యూ నాయకులు బి.సిద్ధూ కోరారు ఈమేరకు అజాద్ 93వ వర్ధంతిరామచంద్రపురం స్దానిక పిల్లా వారి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు పివైఎల్ జిల్లా కార్యదర్శి వి. భీమా శంకర్ అధ్యక్షత వహించారు. ముందుగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్ర పటానికి పిల్లా వారి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కె. వి. వి సత్యనారాయణ, జనవిజ్ఞాన వేదిక రామచంద్రపురం ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ , రామకృష్ణ మాస్టార్,కుమారీ టీచర్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి వి. చిట్టిబాబు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీ డీ ఎస్ యూ ఉమ్మడి జిల్లా నాయకులు బి. సిద్ధూ, పి వై ఎల్ ఉమ్మడి జిల్లా నాయకులు వి. భీమా శంకర్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ భారత స్వాతంత్ర్య సంగ్రామం లో రవిఅస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యోధుడు అన్నారు. చిన్న వయస్సులేనే తమ విలువైన ప్రాణాలను దేశం కోసం ,దేశ విముక్తి కోసం అర్పించారని అన్నారు. ఆయన 1906 జులై 23న ఉత్తరప్రదేశ్ లో భావర అనే గ్రామంలో పేద సనాతన బ్రాహ్మణ కుటుంబం లో జన్మించారని. అప్పటికే దేశంలో వందేమాతరం ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న కాలం లో ఆజాద్ పుట్టారని అన్నారు. మాతృదేశ విముక్తి కోసం చిన్నతనంలోనే జలియన్ వాలాబాగ్, చౌరీ చౌర, రౌలత్ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని. బ్రిటిష్ వాళ్ళు చేతిలో నుండి దేశాన్ని రక్షించడం కోసం చంద్రశేఖర్ ఆజాద్ హిందూస్తాన్ సోషలిస్టు రిపబ్లిక్ ఆర్మీ అనే సంస్థకు వ్యవస్థాపక కార్యదర్శి ఉండి సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసారు. ఆయన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఉరితీయడానికి తెల్ల దొరలు ప్రయత్నించున్న సమయంలో గాంధీ, నెహ్రూ లను కలిసి ఈ ముగ్గురు మరణ శిక్షణ ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. అందరికీ స్వేచ్ఛ స్వతంత్రలు రావాలని, బ్రిటీష్ వారును దేశం నుండి తరిమికొట్టాలనే ఉద్యమం లో చివరికి ఆయన 1931 ఫిబ్రవరి27 సరిగ్గా 93 సంవత్సరాలు క్రితం ఆల్ఫ్రెడ్ పార్క్ లో బ్రిటీష్ వాళు ్ళ చేతిలో చావడం కంటే తనకు తానుగా పిస్తోల్ తో కాల్చికొని అమరత్వం చెందారని అన్నారు. నేడు ఉన్న రాజకీయ నాయకులు దేశ భక్తి పేరు మీద దేశాన్ని అమ్మేస్తున్నారని. విద్యార్థులు చదువుకుంటూ చంద్ర శేఖర్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కె. సత్య వేణి, రేవతి, నాగేశ్వరీ, శిరి, రోజా, రామకృష్ణ, కుమారీ తదితరులు పాల్గొన్నారు.



# పాశం సునీల్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన గూడూరు రెండవ పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు

**గూడూరు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఎంపికైన సందర్భంగా గూడూరు రెండవ పట్టణం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు బిల్లు చెంచు రామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ మరియు ఎండి అబ్దుల్ రహీం ల ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు కలిసి ఆయనను పూలమాలలతో ,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారపక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజాపక్షాన పని చేస్తూ గూడూరు నియోజకవర్గంలో గతంలో రెండు వేల కోట్ల పైగా నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశాడని స్థానికుడైన సునీల్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గెలిచినా, ఓడినా ప్రజా సమస్యలపై స్పందించే ఏకైక నాయకుడిని, ఇట్లాంటి నాయకుడిని మరల ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అభివృద్ధికి సంక్షేమానికి చిరునామా అయినా శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య టిడిపి తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, గూడూరు నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎండి అబ్దుల్ రహీం, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి, మహిళా నేతలు సరస్వతమ్మ, సంపూర్ణమ్మ, పర్వీన్, సుమతి, నాయకులు పరమేశ్వర గౌడ్, సుధాకర్ రాజు , జనార్ధన్, నూనె వాసు, అన్నంగి సుధాకర్, నాలో మధు సూధన్ , కళ్యాణ్, వినయ్, మోరా మురళి, పురుషోత్తం, హరిబాబు, చాంద్ భాషా,చక్రవర్తి, చంద్రయ్య, ఆరీఫ్, బుజ్జా వెంకట సుబ్బయ్య, లల్లు ప్రసాద్ యాదవ్, రామయ్య , నాగభూషణం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకుల్లో అసంతృప్తి



**సూళ్లూరుపేట ప్రతినిధి, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**

టిడిపి జనసేన ఉమ్మడి తొలి అభ్యర్థుల జాబితా 94 మందితో ప్రకటించింది. టిడిపి తొలి జాబితా చోటు దక్కని కీలక నేతలు అసంతృప్తిలో ఉన్నారు. అదే తరుణంలో గూడూరు, సూళ్లూరుపేట తొలి జాబితాలో ప్రకటించరమో అని అనుకున్నారు. కానీ తొలి జాబితాలోనే రెండు నియోజకవర్గాల పేర్లను ప్రకటించారు. గూడూరుకి వైసిపి అభ్యర్థిగా మేరగ మురళీధర్ పేరు వైసిపి ఖరారు చేసింది. టిడిపి తరఫున పాశం సునీల్ కుమార్ ను తొలి జాబితాలో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. వైసిపి ప్రకటించిన బాణం సాధారణమైంది అయితే టిడిపి వదిలిన బాణం రామబాణం అని దాన్ని గెలవడం అసాధారణం అని ప్రజల్లో మాట. అయితే చంద్రబాబు నాయుడు పార్టీ విషయంలో ఆచితూచి అడుగులు వేసి కొడితే కుంభస్థలాన్ని కొడతాడని ఇరు వర్గ పార్టీలు కి అందరికీ తెలుసు.చంద్రబాబు నాయుడు సర్వేలకు ప్రాధాన్య ఇస్తూ అభ్యర్థులను ప్రకటించడం జరిగింది. కానీ కొన్ని నియోజకవర్గాల్లో అవి కూడా విఫలమైనట్లు తెలుస్తున్నాయి. అయితే సూళ్లూరుపేట నియోజకవర్గం విషయంలో చంద్రబాబు మాట జారాడు అని ప్రజలు అనుకుటున్నారు.అనుకున్నది ఒకటి, అయినది ఒకటి అని సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి నేతలు భావిస్తున్నారు. సూళ్లూరుపేటలో వైసిపి కిలివేటి సంజీవయ్య ని వైసిపి వదిలిన పాసుపదఅస్త్రం అయితే అదే టిడిపి నుంచి చంద్రబాబు నాయుడు సుదర్శన చక్రాన్ని వదలా ల్సింది. కానీ.. అది అలా జరగలేదు అని నాయకులు,ప్రజలు చర్చించుకుంటున్నారు. కొత్త వ్యక్తి సుదర్శన చక్రంలా వుండాలని అందరూ అనుకున్నారు.వుంటాది అని కూడా అనుకున్నారు.అందుకే వైసిపి లో కూడా వెన్నులో వణుకు పుట్టింది. కానీ అలా కాకుండా బాణాన్ని మార్చి సాధారణ బాణం వేసి వైసీపీ గెలుపు నల్లేరిపై నడకలా మార్చడం చర్చించుకుంటున్నారు. పార్టీ గెలుపు కోసం ఎప్పుడు కృషి చేకుండ, పట్టించుకోకుండా, ఏ సభలోను,ఏ యాత్రలోనూ కనిపించని వ్యక్తికి టికెట్ ఇవ్వడం టిడిపి నాయకుల్లో కార్యకర్తల్లో చాలా బాధాకరంగా ఉంది అని తెలుస్తుంది. ఎవరికి తెలియని వ్యక్తికి సీటు కేటాయించడం తెలుగుదేశం పార్టీ వైసీపీకి మద్దతు ఇచ్చినట్టు ఉంది అని ప్రజల్లో అసంతృప్తి మొదలైంది. సూళ్లూరుపేట నియోజకవర్గానికి ఇప్పుడున్న అభ్యర్థిని మార్చి సుదర్శన చక్రం లాంటి అభ్యర్థిని తెస్తారా లేదా అదే అభ్యర్థిని కొనసాగించి ఓటమిని చవి చూస్తారా అన్నది వేచి చూడాలి.

## పాశం సునీల్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన గూడూరు రెండవ పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు



**గూడూరు, ఫిబ్రవరి 26 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఎంపికైన సందర్భంగా గూడూరు రెండవ పట్టణం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు బిల్లు చెంచు రామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ మరియు ఎండి అబ్దుల్ రహీం ల ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు కలిసి ఆయనను పూలమాలలతో ,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారపక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజాపక్షాన పని చేస్తూ గూడూరు నియోజకవర్గంలో గతంలో రెండు వేల కోట్ల పైగా నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశాడని స్థానికుడైన సునీల్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గెలిచినా, ఓడినా ప్రజా సమస్యలపై స్పందించే ఏకైక నాయకుడిని, ఇట్లాంటి నాయకుడిని మరల ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అభివృద్ధికి సంక్షేమానికి చిరునామా అయినా శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య టిడిపి తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, గూడూరు నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎండి అబ్దుల్ రహీం, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి, మహిళా నేతలు సరస్వతమ్మ, సంపూర్ణమ్మ, పర్వీన్, సుమతి, నాయకులు పరమేశ్వర గౌడ్, సుధాకర్ రాజు , జనార్ధన్, నూనె వాసు, అన్నంగి సుధాకర్, నాలో మధు సూధన్ , కళ్యాణ్, వినయ్, మోరా మురళి, పురుషోత్తం, హరిబాబు, చాంద్ భాషా,చక్రవర్తి, చంద్రయ్య, ఆరీఫ్, బుజ్జా వెంకట సుబ్బయ్య, లల్లు ప్రసాద్ యాదవ్, రామయ్య , నాగభూషణం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జియో ఆఫీసులో చోరీయత్నం



**గూడూరు, ఫిబ్రవరి 27(శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని హాస్పిటల్ రోడ్డు సంగీతం మొబైల్స్ మిద్దె పైన ఉన్న జియో ఆఫీస్ లో సోమవారం అర్ధరాత్రి చోరీయత్నం జరిగింది. ఒకటో పట్టణ ఎస్సై శ్రీహరి వివరాల మేరకు గుర్తుతెలియని వ్యక్తి రాత్రిపూట జియో ఆఫీస్ తలుపు పగలగొట్టి లోపలికి వెళ్లే ప్రయత్నిం చేశారని ఎంతకీ తలుపు తెలుసుకోకపోవడంతో పక్కనే నీళ్ల మోటార్ను అపహరించి వెళ్లే సమయంలో పోలీస్ జీవు చూసి మోటర్ అక్కడే వదిలేసి అక్కడి నుండి పరారయ్యాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## మార్చి 1వ తేదీన తిరుపతిలో జరిగే వై యస్.షర్మిల బహిరంగ సభను విజయవంతం చేద్దాం - ఎంటెక్ బాబు

**సత్యవేడు నుంచి బహిరంగ సభకు కార్యకర్తలు,నాయకులు సిద్ధం**

**సత్యవేడు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**



మార్చి 1వ తేదీన కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలు వై యస్ షర్మిల తిరుపతి లో మొట్ట మొదటి సారిగా బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలు ను, కాంగ్రెస్ పార్టీ,నాయకులును కోరినట్లు సత్యవేడు నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశావహులు ఎంటెక్ బాబు తెలిపారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మల్లిఖార్జున్ ఖర్గే , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కర్ణాటక డిప్యూటీ సీఎం డికే.శివకుమార్ ,రాష్ట్ర సీనియర్ నాయకులు రఘువీరారెడ్డి, చింతామోహన్,హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. మహిళలు,వృద్ధుల కోసం సత్యవేడు నియోజకవర్గ స్థాయిలో వాహనాలను ఏర్పాటు చేశామని,కార్యకర్తలు, పార్టీలకు అతీతంగా ఉద్యమకారులు తరలి రావాలని అన్నారు.దేశ,రాష్ట్ర ఉజ్వాల భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలసిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెడతామని ఎంటెక్ బాబు పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పుడు ఈ ప్రభుత్వం లో సూన్యం అయ్యిందని,కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాజశేఖర్ రెడ్డి గారి పాలన మళ్ళీ చూడచ్చని చెప్పారు.అవినీతిని అంతం చేసి యువతకు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కలిపించేలా చూస్తానని తెలిపారు.

## విద్యుత్ ఘాతంలో చనిపోయిన అఫ్జల్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**గూడూరు, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**

మన రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిన్న గూడూరు పట్టణం లో పెయింటింగ్ వేస్తూ విద్యుత్ వైరు తగిలి తో మృతి చెందిన పఠాన్ అఫ్జల్ కుటుంబ సభ్యులకు 10,000/- రూపాయలు పఠాన్ అఫ్జల్ అంత్యక్రియల ఖర్చులకోసం అందించటం జరిగింది. వాళ్ళది పేద కుటుంబం అఫ్జల్ ఒక్కరే ఆధారం. భవిష్తతులో మా ట్రస్ట్ ద్వారా ఆ కుటుంబ సభ్యులకి తప్పకుండా సహాయం చేస్తాము. ఈ సమస్యని మా ట్రస్ట్ దృష్టికి తీసుకొచ్చిన శ్యామ్ రెడ్డి కి..అఫ్జల్ కుటుంబ సభ్యులకి సహాయాన్ని అందించిన మా ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్, శివాభి మస్తాన్ లకు ధన్యవాదములు అఫ్జల్ కుటుంబ సభ్యులకి ధైర్యాన్ని ప్రసాదించాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను.

## పాశం సునీల్ కుమార్‌ని కలిసిన అయ్యవారిపాలెం వైఎస్ఆర్సిపి నాయకులు

- తొందరలో టీడీపీ లో చేరడానికి సర్వం సిద్ధం



**గూడూరు, ఫిబ్రవరి 27(శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని పాశం సునీల్ కుమార్ నివాసం నందు మర్యాదపూర్వకంగా అయ్యవారిపాలెం వైసిపి నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వారి మద్దతును తెలియచేశారు. పాశం సునీల్ కుమార్ ను కలిసిన వారిలో అయ్యవారిపాలెం వైసీపీ నాయకులు రాజేష్ రెడ్డి,రవీంద్రారెడ్డి, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి, చలపతి, రాజశేఖర్ రెడ్డి వీరితోపాటు మేకనూరు మాజీ సర్పంచ్ టీడీపీ నాయకులు ఆమరేంద్ర మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసిన చిల్లకూరు దశరధరామిరెడ్డి

**కోట, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**



కోట మండలం దొరువు కట్ట గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వైసీపీ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ను అందజేశారు. అంతేకాకుండా ఇటీవలన వైసీపీ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పలు కారణాలవల్ల బీసీపీ పార్టీ సభ్యత్వానికి, రాజ్యసభ సభ్యులు పదవికి రాజీనామా చేయడం అందరికి తెలిసిందే. అంతేకాకుండా త్వరలో టిడిపి పార్టీ తీర్థం కూడా పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంలో వైసీపీ సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథ రామ రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో కలిసి పలు విషయాలపై చర్చలు జరుపుకోవడం జరిగింది.

# విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి







**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఏపీ నిట్ డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ ఎన్.జయరామ్ సూచించారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆద్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో తణుకు మాంటిసోరి పాఠశాల విద్యార్థులు మంగళవారం ఏపీ నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఇండోర్ స్టేడియం, ప్రయోగశాలలు, వర్క్ షాపులు, గ్రంధాలయాన్ని పరిశీలించి, యంత్రాలు, పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జయరామ్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని, ఎవరైతే టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటారో వారు ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకుంటారని తెలిపారు. బట్టీ చదువులు మార్కులు తెచ్చిపెడతాయేగాని విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దలేవని చెప్పారు. ఒక విద్యార్థి పరిశోధకుడిగా రాణించాలంటే పాఠశాల స్థాయిలోనే బలమైన పునాది పడాలన్నారు. ఊహాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించడానికి పుస్తక పఠనం ఎంతో దోహదపడుతుందని, విద్యార్థులు కష్టపడకుండా ఇష్టపడి చదవాలని వివరించారు. రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ అసోసియేట్ డీన్ డాక్టర్ వి.సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యూహాలే లక్ష్యంగా దూసుకెళ్లాలన్నారు. పాఠశాల స్థాయినుంచే సైన్స్, సాంకేతికత, ఇంజనీరింగ్, గణితం వంటి స్టెమ్ కోర్సులపై పట్టు సాధిస్తే కోరుకున్న కొలువులను సులువుగా దక్కించుకోవచ్చని వివరించారు. విద్యార్థుల్లో స్ఫూర్తినింపేలా భారత శాస్త్రవేత్తల విజయగాధలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

## 81వ వారానికి చేరిన అన్నాక్యాంటీన్ అన్నదాన కార్యక్రమం



**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 27 (శ్రీచక్ర) :**

నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల మల్లికార్జున రావులి (బాబ్జి) ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అన్నకాంటీన్ అన్నదాన కార్యక్రమం ఈరోజు 81వ వారానికి చేరుకుంది. పెంటపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావులి కుమార్తె కావ్యలి మరియు తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గంధం సతీష్ కుమారుడు లిగంధం తేజ్ కృష్ణలి (బన్నీ) పుట్టినరోజు సందర్భంగా ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఇన్చార్జి లివలవల బాబ్జి దాసరి అప్పన్న, పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, గంధం సతీష్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## బండి ప్రజాహితయాత్రలో ఉద్రిక్తత

**సిద్దిపేట,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

బీజేపీ నేత బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత యాత్రలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్ర సిద్దిపేట చేరుకోగా.. అక్కడ కాంగ్రెస్ శ్రేణులకు, బీజేపీ శ్రేణులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్రపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించారు. ప్రజాహిత యాత్రను అడ్డుకుంటామంటూ కాంగ్రెస్ శ్రేణులు వచ్చారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు.. భారీగా మోహరించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజాహిత యాత్ర క్యాంపు వైపు రాకుండా నిలువరించారు. బీజేపీ నేతలను సైతం ప్రజాహిత యాత్రకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు పోలీసులు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి బీజేపీ నేతలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, హుస్నాబాద్ బీజేపీ అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తిని ప్రజాహిత యాత్ర క్యాంపునకు వెళ్లకుండా నిలువరించారు. తమ పార్టీ నాయకుడిని తాము కలిసేందుకు వెళుతుంటే.. అడ్డుకోవడమేంటని పోలీసుల తీరుపై బొమ్మ శ్రీరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను కూడా ప్రజాహిత క్యాంపువైపు వెళ్లనిచ్చేది లేదని పోలీసులు తేల్చి చెప్పారు. ప్రజాహిత యాత్రపై దాడి చేయాలని చూస్తున్న కాంగ్రెస్ శ్రేణులపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలని చూస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మరోవైపు ప్రజాహిత యాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలియడంతో అప్రమత్తమైన బీజేపీ శ్రేణులు.. బండి సంజయ్‌కు మద్దతుగా యాత్ర వద్దకు భారీగా తరలివస్తున్నారు. ఇదిలాఉంటే.. హుస్నాబాద్ నియోజకవర్గం బొమ్మెనపల్లి నుండి రెండోరోజు ప్రజాహిత యాత్రకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. దీంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్రిక్తత కొనసాగుతోంది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి నుంచి రెండోరోజు ప్రజాహిత యాత్ర ద్వారా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ కు ఇవాళ బండి సంజయ్ చేరుకోనున్నారు. యాత్రను అడ్డుకునేందుకు పట్టణ శివారులో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇదే సమయంలో బండికి స్వాగతం పలకడానికి బీజేపీ శ్రేణులు అక్కడికి భారీగా చేరుకున్నాయి. డౌన్ డౌన్... ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల ప్రతి నినాదాలతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. ప్రజాహిత యాత్ర క్యాంపు వైపునకు కాంగ్రెస్ కార్యకర్తలు రాకుండా, అలాగే బీజేపీ కార్యకర్తలను,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తిని కూడా ప్రజాహిత యాత్రకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ శివారులో.. హుస్నాబాద్ మండలం రాములపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మంత్రి పొన్నంపై బండి వివాదాస్పద కామెంట్స్ చేశారని హస్తం నేతలు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రోవైపు భారీ బందోబస్తు మధ్య బొమ్మనపల్లి నుంచి ప్రజాహిత యాత్ర ప్రారంభమైంది. శాంతియుతంగా చేస్తున్న యాత్రను అడ్డుకోవద్దని కాంగ్రెస్? నేతలకు బండి సంజయ్ సూచించారు. తాను ఎవరినీ కించపరిచేలా మాట్లాడలేదని స్పష్టం చేశారు. తాను తప్పుగా మాట్లాడినట్లు భావిస్తే కేసు పెట్టి లీగల్ గా చర్యలు తీసుకోవాలని సంజయ్ సూచించారు. ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలని చూస్తే ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్? నేతలను బండి హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలను యాత్రకు అనుమతించాలని పోలీసులను బండి సంజయ్ కోరారు. లేకుంటే తానే కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై వ్యక్తిగత విమర్శలు చేసిన బీజేపీ నేత, ఎంపీ బండి సంజయ్‌ను భీమదేవర పల్లి మండలంలో తిరుగనివ్వబోమని మండల కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ప్రజాహిత పాదయాత్రకు ఏర్పాటు చేసిన బీజేపీ ఫ్లెక్సీలను చించివేసి, ఆ ఫ్లెక్సీలపై 'కాదు కాదు.. వీడు సన్నాసే' అని రాసి నిరసన తెలియజేశారు.

# ప్రస్తుతం జరగబోయేవి క్లాస్ వార్ ఎన్నికలు

- క్లాస్ వార్‌లో జగన్ గెలిస్తేనే పేదలకు న్యాయం
- రాజకీయాల్లో విశ్వసనీయత ముఖ్యం
- చంద్రబాబు ఇచ్చినవి చెత్త హామీలు
- దేశంలో విశ్వసనీయత ఉన్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ
- మనం చెప్పేది చేస్తాం.. చేసేదే చెప్తాం
- పేదల సంక్షేమం కోసం పని చేశాం
- విప్లవాత్మక మార్పులెన్నో తీసుకొచ్చాం
- లంచాల్లేని, వివక్ష లేని పాలన అందించాం
- పేదల ఖాతాల్లో రూ.2 లక్షల 55వేల కోట్లు జమ చేశాం
- జరిగిన మంచిని ఇంటింటికి వెళ్లి వివరంగా చెప్పండి
- ప్రతీ ఒక్కరూ రెట్టించిన ఉత్సాహంతో ఓటర్లలోకి వెళ్లండి
- మేం సిద్ధం-మా బూత్ సిద్ధంలో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు




**మంగళగిరి,ఫిబ్రవరి27(శ్రీచక్ర) :**

త్వరలో జరగబోయే ఈ క్లాస్ వార్‌లో జగన్ గెలిస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని సిఎం జగన్ అన్నారు. ఇది పేదలకు–పెత్తందారీలకు మధ్య యుద్ధంగా ఆయన అబివర్ణించారు. గతంలో 151 సీట్లు నెగ్గినప్పుడు.. ఎంతో మంచి చేసిన మనం ఇప్పుడు 175 ఎందుకు గెలవలేం అన్నారు. వైఎస్సార్‌సీపీ గెలవకుంటే సంక్షేమం ఆగిపోతుందని చెప్పండని అన్నారు. అబద్ధాలు చెప్పడంలో నేర్పరి అయిన చంద్రబాబు.. గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన చెత్త హామీలు తనకు ఇంకా గుర్తున్నాయని.. కానీ, అలా ఆచరణ సాధ్యంకాని హామీలతో ప్రజల్ని మభ్యపెట్టడం వైఎస్సార్‌సీపీ అభిమతం ఎంతమాత్రం కాదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళగిరిలో జరిగిన వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం 'మేం సిద్ధం– మా బూత్ సిద్ధం' సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు కేడర్‌ను సమాయత్తం చేసే ఈ మీటింగ్‌లో సీఎం జగన్ మాట్లాడుతూ.. ఎన్నికలకు సిద్ధమయ్యాం. రాష్ట్రంలో మనం గ్రౌండ్ లెవల్ నుంచి మనం బలంగా ఉన్నాం. రేపటి నుంచి 45 రోజులు మనకు కీలకం. పూర్తి విశ్వాసంతో మనం చేసిన మంచిని.. చేసే మంచిని ప్రజలకు చెప్పండి. గతంలో బంగారు రుణాలు, రైతు రుణ మాఫీ ఇలా చంద్రబాబు ఇచ్చిన చెత్త ప్రకటనలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. అబద్దాలు చెప్పటంలో చంద్రబాబు నేర్పరి. కనీసం సాధ్యమవుతుందో లేదో కూడా తెలియకుండానే చంద్రబాబు ఈ వాగ్దానాలన్నీ చేశారు. మనం అలా చేయము. మనం చెప్పేది చేస్తాం! చేసేదే చెప్తాం!. మన మేనిఫెస్టో మన భగవద్గీత, ఖురాన్, బైబిల్. కానీ టీడీపీకి మాత్రం మేనిఫెస్టో చెత్తబుట్టలో పడేసేదానిగానే చూస్తారు, వాళ్లు పేదల గురించి పట్టించుకోరు. ఇదంతా నమ్మకానికి సంబంధించింది. జగన్ చేస్తానని చెబితే చేస్తాడు! ఆలోచించి ఆచి తూ.చి.న తర్వాతే జగన్ వాగ్దానాలు చేస్తారు. తప్పుడు హామీలు ఎప్పుడు మనం ఇవ్వలేదు, ఇవ్వం కూడా. మనం ఏది ఇవ్వగలమో.. అది చెబుతున్నాం. చంద్రబాబు మాత్రం అలా కాదు. ఇచ్చిన హామీలు నేరవేర్చకపోగా వారి పార్టీ వెబ్‌సైట్‌లో నుంచి టీడీపీ మేనిఫెస్టోను కూడా తీసేసింది. వారి కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ఏం చెబుతారు. మోసం ఎప్పుడూ నిలబడదన్నారు. కానీ, 2019లో మనం అమలు చేయగలిగే హామీలిచ్చాం. అధికారంలోకి రాగానే మేం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాము. 99 శాతం హామీలన్నింటిని నెరవేర్చాం. ప్రజలు మాకు నమ్మకంతో ఓట్లు వేశారు. ఫలితంగా.. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 151 నియోజకవర్గాల్లో విజయం సాధించాం. ఆనాడు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయగలరా? అని అడిగారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరతామని ఆనాడు చెప్పా. కాబట్టే.. ఇది చెప్పాం .. ఇది చేశాం అని ఇంటింటికి వెళ్లి చెప్పగలుగుతున్నాం. ఇప్పుడు, నా కార్యకర్తలందరూ సగర్వంగా ప్రతి ఇంటిని సందర్శించి, మేం నేరవేర్చిన మేనిఫెస్టో వాగ్దానాలలో ప్రతి ఒక్కటి ఎలా చేసి చూపించామనేదాని గురించి మాట్లాడాలని నేను కోరుకుంటున్నాను. విపక్షాలు చేసే విషప్రచారం తిప్పి కొట్టండి.. అని సీఎం జగన్ కేడర్‌కు పిలుపు ఇచ్చారు.

మన పథకాలతో 87 శాతం పైచిలుకు కుటుంబాలకు సంక్షేమం అందించాం. ఒక కుప్పంలో 93 శాతం కుటుంబాలకు మేలు చేశాం. కుప్పంలో 87 వేల ఇళ్లు ఉంటే.. 83 వేల ఇళ్లకు మంచి జరిగింది. కుప్పంలో 45 వేల కుటుంబాలకు రూ.1,400 కోట్లు ఇచ్చాం. రాష్ట్రవ్యాప్తంగా జగన్ బటన్ నొక్కడం.. పేదల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ చేశాం. ఏకంగా రూ.2 లక్షల 55 వేల కోట్లు అక్కచె÷–లలెమ్మల ఖాతాలో జమ చేశాం. కాబట్టే.. మనం చేసిన మంచి చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ 57 నెలల్లో పూర్తి ప్రక్షాళన జరిగింది.. సంక్షేమ పాలన అందించాం. పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. గతంలో వెయ్యి రూపాయలు ఉన్న ఫించన్.. 3 వేలకు చేశాం. పేదలకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందుబాటులోకి తెచ్చాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం అందుబాటులోకి తెచ్చాం. లంచాలు వివక్ష లేకుండా ప్రతీ ఇంటికి సంక్షేమం అందించాం. నాడు–నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చేశాం. దిశ యాప్‌తో మహిళలకు భద్రత కల్పించాం.దిశ యాప్‌తో పోలీసులు త్వరగా స్పందిస్తున్నారు. ఫోన్ చేస్తే చాలూ మహిళలకు రక్షణ దొరుకుతోంది. ఆరోగ్యశ్రీని అత్యుత్తమ స్థాయిలో విస్తరించాం. లంచాలకు, వివక్షలకు తావు లేకుండా సంక్షేమ పాలన అందించాం. ఇవాళ జరుగుతోంది కులాల మధ్య యుద్ధం కాదు. ఓసీల్లో కూడా నిరుపేదలు ఉన్నారు. పేదలు ఓవైపు ఉంటే.. పెత్తందారులు మరోవైపు ఉన్నారు. జగన్ ఎప్పుడూ పేదల వైపే ఉంటాడు. జగన్ గెలిస్తే పేదవాడికి న్యాయం జరుగుతుంది. మీ జగన్ ఉంటే పేదవాడు బాగుపడతాడు. జగన్ ఉంటే లంచాలు లేకుండా బటన్‌లు కొనసాగుతాయి. జగన్ ఉంటేనే విలేజ్ క్లినిక్‌లు పని చేస్తాయి. జగన్ రాకుంటే మళ్లీ జన్మభూమి కమిటీలదే రాజ్యమవుతుంది. సంక్షేమం కొనసాగాలంటే జగనే సీఎంగా ఉండాలి. జగన్ చేయగలిగింది మాత్రమే చెబుతాడు. చంద్రబాబు మాత్రం ఎలాంటి అబద్ధం అయినా చెబుతాడు. చంద్రబాబు మాత్రం తన అవసరాల కోసం ఎవరినైనా మోసం చేస్తాడని అన్నారు. ఇవన్నీ ప్రజలకు చెప్పి ముందుకు సాగాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేశాం కనుక ఎమ్మెల్యేలకు పెద్దగా ఇబ్బంది ఉండదన్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**